# బిళ్లపూలు

## 1

"ఇవేం మొక్కలు? ఈపూలనేమంటారు. గేటుకివతల పశువులు తిరిగేచోటనాటుతున్నావేం? మేకలు తినవూ? అనడిగింది జగదీశ్వరి. ఆమెకు వారపత్రిక కావాలి. చందాకట్టదు. కొనదు కథలు చదవటం యిష్టం కథలపుస్తకాలు కొనదు లైట్‌రీడింగ్ చేస్తుంది. అంటే నిద్రవచ్చేందుకు, పొద్దుబోయేందుకు చదివే సాహిత్యం గుర్తుండక్కర్లేదు. ఉండదుగూడానూ. మనసు చీరలమీదుంటుంది.

ఈపూలని బిళ్లపూలంటారు. వాసనలేనిపూలు చూడటానికి బాగానేవుంటాయి. తెలుపు వైలెట్‌లో పూస్తాయి మొక్కలు మంచివాసననీయవు మేకలు పశువులూ వీటినితినవు వీధిగేటుకి రెండుపైపులా వేసేచూడనికింపుగా వుంటాయని నాటుతున్నాను. భూతులసి మొక్కలు అవేపుట్టిపెరుగుతాయి. వాటికన్నా యివేనయం. అన్నది కాంతామణి.

ఇద్దరూ గేటుతీసుకుని యింట్లోకి వెళ్లారు. వాచ్‌మెన్ గేటుమూశాడు. జగదీశ్వరి బల్లమీదబొత్తిగావున్న పత్రికల్ని కెలికింది స్పాన్‌నాలుగు, వారపత్రికలు మాసపత్రికలు అన్నీ కలిపి పన్నెండైనై.

"ఇవిచాలు కాంతా! చదివితెచ్చిస్తా ఈచీరబాగున్నదా? ఎగ్జిబిషన్లో కొన్నా డిస్కౌంట్‌యిచ్చాడు. కన్నాలున్నాయేమోనని అంతా విప్పిచూపమన్నాను అంచుబాగున్నదా? చీరమీదప్రింటు బాగున్నదిగాని," అని పత్రికలుబల్లమీదుంచి

నిలబడి చీరదిద్దుకుంటూ తలచెరిగిందేమోనని అక్కడేయెదురుగా వున్న అద్దాల అల్మరు అద్దంలో చూసుకుని కూచున్నది.

చాలాబావున్నది చీర, నీకు మంచివి యెన్నుకోవటం తెలుసు. అని లోపలికెళ్లి కూరమాడిందేమోనని చూసి మూత వుంచివచ్చింది. రాత్రికివంట అవుతున్నది.

నా హెయిర్‌డూ బావున్నదా? నేనీమధ్య రెగ్యులర్‌గా బ్యూటీపార్లర్‌కి వెళ్తున్నాను. ఒకసారి అన్నీ దిద్ది అందం యినుమడింపజేసినందుకు నూటయిరవై అయిదు తీసుకుంటుంది బ్యూటీస్పెషలిస్టు అదేం చదువుకోలేదు. చిన్నప్పుడు పేడ పోగేసేదిట పుల్లలేరేదిట.

చాలాబావున్నావు సినీతారతలదన్నేట్టున్నావు. కనుబొమ్మలు కదిలిస్తు.టీ యెంత బావుందీ? పెదిమలకురంగు నీవంటి రంగుకి సరిపోయింది. లిప్‌స్టిక్ లేతరంగు వాడింది. గోళ్లు అందంగా కత్తిరించింది రంగు ముదురు రంగుగాక చీరకుమాచ్ అయింది. ఆమెదగ్గరే అన్నీ వుంటాయా నువ్వు కొనుక్కెళ్లావా?

జగదీశ్వరి సొగసుగా తల ఆడించినవ్వింది,

టీస్టాల్ కెళ్తేయేమన్నా తీసికెళ్దామా? ఇదీ అలాగేనడుస్తుంది మనమల్లా డబ్బు వదుల్చుకోటమే. షాంపూ, హెరాయిల్ అన్నీ వుంటాయి, అని పత్రికలందుకుని లేచింది.

మీఅత్తగారు పిలుస్తున్నది. దొండకాయవేపడం మాడ్చావంటుందేమో, నాకాబాధలేదు. నాతో వేగలేకరాదు నా అత్త.

నువ్వూ వీలుచూసుకుని ఓసారి బ్యూటీపార్లర్‌కి వెళ్ళిరా. మరీ వయసు మళ్ళినదానల్లే కనిపిస్తున్నావు, పైగా కోడి పిల్లలల్లే అరచిపెట్టుకుతిరిగే పిల్లల్లా, నీకు నలభై నిండలేదూ? అని బోబోఘూ, కొత్త రీడర్సు డైజెస్టు ఆమెది గూడా అందుకుని వెళ్ళిపోయింది.

## 2

జగన్మోహిని వేయిరూపాయలు చేబదులు కావాలంటూ లోపలికొచ్చింది, కాంతామణి బెడ్‌రూమ్‌లో మంచం మీదున్నది, పాలిపోయి చిక్కిపోయింది.

కూచో జగన్, అడుగోకుర్చీ! మీఅమ్మకి కాలు నెప్పి తగ్గిందా, మేగ్నిటిక్‌థెరపీ అప్లైచేస్తున్నారన్నావు? తలకింద చేయిపెట్టుకున్నది కాంతా.

జగన్‌కూచుని అన్నది ట్రీట్‌మెంటు ముగిసింది. బిల్ చెల్లించాలి కాంతా! మా ఆయన వూళ్ళోలేడు ఇదినెలాఖరు, మా అమ్మవెళ్ళిపోతానంటుంది. ఇంటి దగ్గర నాసిస్టర్‌కి డెలివరీ దగ్గర పడిందట. ఆమె పుట్టింటివారు రాలేదుట, నా దగ్గరున్నాది, ప్రయాణఖర్చులకి, డాక్టర్ బిల్లుకి సరిపోదు, నువ్విస్తావని వచ్చాను, పడకవేశావేం? కడుపు దింపించుకున్నావా? యేమంత అవసరమొచ్చిందీ? మొగుణ్ణి దూరంగా వుంచలేవూ? అలిగిమూడంకె వేయలేవూ? అదీకాకపోతే రవ్వలకమ్మలు కొని పెట్టమని వేధించాలి. నీమెతకతనం బాగావాడుకుంటున్నాడు నీమొగుడు. పాపకి యాడాది వెళ్ళింది! పాడ్‌ఫెట్టిచుట్టిన పెద్ద చుట్టమీద కృత్రిమమల్లెలు గుచ్చిన చట్రం అమర్చి వున్నాది నిజంగా విచ్చుతున్న మల్లెలల్లేనే వున్నాయి.

కాంతా జవాబివ్వ లేదు.

నా హెయిర్‌పిన్ కావుందా? ఇదిలేటెస్టు డిజైన్ వాడేసి
టలగారు గజ్జెలున్న హెయిర్‌పిన్స్, అవీనకిలీవే మధ్యలో
గున్నాను. నీకెన్నేళ్లు? ఇంకా కంటున్నావే నాసిస్టర్ ఒకబ్బా
యిని, ఒకమ్మాయినీ కనేసి ఆపేసింది. రెగ్యులర్‌గా పిల్స్
వాడుతుంది. మా బావవే సెక్టమీచేయించుకున్నాడు. మావదిన
కట్టుడుపళ్లూ, కళ్లజోడూ పెట్టుకుని కంటూనేవున్నది. వాకిలి
వేపు చూసి అడిగింది. "ఆయనెవరు? తొంగిచూస్తున్నాడు.
తారట్లాడుతున్నాడు. నీబావగారా? తమ్ముడిపోలికలున్నాయి?"
అని అటేచూసింది. మనిషికనపడలేదు.

నేదింపించుకోలేదు జగన్! చాలా వీక్‌గ్గావున్నాది. లక్ష
లేమివల్ల పాలిపోయింది. డెలివరీకాదు. ఇప్పుడే యెబార్షన్
చేయిస్తే మంచిది. నేను నిరపాయకరమైన డేట్ చెపుతాను,
నా నర్సింగ్‌హూమ్‌లో యెడ్మిట్ చేయండి అని లలితాకుమారి
గైనకాలజిస్ట్, మా ఆయనక్లాస్‌మేట్ చెప్పిందిట. బిల్ చెల్లిం
చక్కర్లేదుట నన్ను నిన్నమధ్యాన్నం అడ్మిట్‌చేశారు. రాత్రి
యింటికి తెచ్చి బెడ్‌మీదుంచింది డాక్టర్‌లలిత లేవకు, బ్లీడింగ్
కావచ్చు ప్రమాదిస్తుంది. అని చెప్పివెళ్లింది. అన్నది కాంత.

మాకాబాధలేదు, నేను భద్రితలు తీసుకుంటా, అత్త
వారి నెందు కాహ్వానిస్తావు? నేను కాపరం మొదలెట్టగానే
చెప్పేశా. మీసంగతి మీరుచూసుకోవాలి. హాస్టల్లో వుంచండి
పిల్లల్ని. నేను మీపిల్లలకోసం వండను. అలా జగన్ అంటుం
డగా కాంతామణి బావగారూ, మర్రిదీ, సంశయం లేకుండా

బెడ్‌రూమ్‌లోకొచ్చి జగన్‌కి రెండువేపులా ఖాళీగా వున్న కుర్చీల్లోకూచున్నారు, జగన్ ఒకకాలు పైకిలాగి రెండోకాలు మీదపెట్టుకున్నాది పాదం ఆడిస్తున్నది,

కాంతా మెల్లిగా లేచి ఫాన్‌వేసింది. ఆమెనడుముకి వున్నగుడ్డ చూసింది జగన్,

కడుపుదింపించుకున్నా వడికట్టువేసుకోవాలా? అనడిగింది.

అది నడికట్టుగాదు జగన్. నడుములోబాధ నిలబడలేక పోతున్నా, ఇలాస్టిక్ బాండ్ ధరించాల్నాది డాక్టర్! అదింకా తేల్లేదు మాఆయన అని వడుకున్నాది.

జగన్, బావగారితో అన్నది పైలేరియా వస్తుందని యిలా కాలు పైకిపెట్టుకుంటానండీ. మీరూ యిలాగే సంతానం ప్రసాదిస్తూవుంటారా? వెండిగడ్డం మిరూ అరవైయేళ్లుండచ్చు మీకు,

బావగారు నొచ్చుకోక శాంతంగా అన్నాడు, ఆడదానికి యాభైయేళ్లువచ్చేదాకా కనేశక్తి వుంటుంది. ముతాజ్ మహల్ పధ్నాలుగుమందిని కన్నది మగవాడికి యెనభై యేళ్లువచ్చినా గర్భం కలిగించేశక్తి వుంటుంది. వ్యాస మహర్షి పెద్దవాడే. ఆయనకి వెండిగడ్డం మీసమువుండేవి. జగన్ తనకు యెడమవేపున్న మనిషితో అతనినేచూస్తూ అన్నది. మీరేదోపార్టీలో సభ్యునిగా చేరి నట్టున్నారే కేజిబి యేనా, బియస్సెస్ కూతురే కేజిబి. కేజెబీ కూతురే రావణసేనా మీవస్త్రధారణచూసే కనిపెట్టెయుచ్చు. సియమ్, పియమ్

గావాలనా కోరిక? సభ్యత్వ రుసుమెంత? నేనుగూడా చేరుతా. మీరూ నిఫెస్టోయేమిటి? వూళ్లోవాళ్లనుదోచి తనవారికి సంతోష పెట్టలమా, తనవారిని పీడించి పార్టీని మెప్పించటమా. ప్రోవ గాండాకి బయలుదేర్వారా? అన్నాది గబగబా.

"ప్రోవగాండాకిగాదు. పనివుండేవచ్చా. మాఆవిడకి హెల్తుబాగాలేదు. మాఅన్న మందులు పంపుతానన్నాడు, పంప లేదు. వాడికి వూపిరాడదని పని. మరిచాడేమో, అడిగతీసికెళ్దా మనీ, వదిన్ని ట్రీట్ చేసిన డాక్టర్ని నాతోపంపతాడేమోనని వచ్చాను, వాడు యింటో లేడు." అని కర్చీఫ్‌తో మొహం తుడుచుకున్నాడు సభ్యుడు.

"యేమిటి మీఆవిడరోగం?"

"వాయువు."

"అదేంరోగం?" అని మొహం చిట్లించింది జగన్.

"అదేమో తెలియటం లేదు. మీరు నాతోరండి. మీకు తెలుస్తుందేమో. వాకిట్లో నాస్నేహితుడిది డొక్కుకారున్నాది వాడేతోలాడు." అని వాకిలివేపు చూశాడు.

"ఈవూరే?" అనుమానంగా చూసింది జగన్.

"ఈవూరు కాకపోతే యెందుకు రమ్మంటాను? టియె యిస్తానేమిటి?" అని నవ్వాడు.

వదినా! నీకేమైనా చెప్పి మాఅన్న మందులిస్తే యిచ్చి పోతా. అని లేచాడు.

కాంతామణిలేచింది. అల్మారతీసి మూలదున్న ప్లాస్టిక్ సంచీ అందించింది.

దానిలో వాడే వివరాలున్న ప్రిస్క్రిప్షన్ కాగిత మున్నాది. అన్నది.

జగన్మోహినీ లేచింది

కాంతా నేనడిగినదీ యిస్తే పోతా మాఅమ్మను రైలెక్కించాలి. రేపే చెల్లుపెడతాలే. అని ఆశగా చూసింది.

కాంతామణి బీరువాతీసి, నోట్లులెక్కిస్తూ వచ్చి జగన్‌కి అందించింది. బీరువా తాళం బిగించి దిండు కిందిపెట్టి పడుకున్నాది.

సభ్యుడూ జగన్ వెళ్లిపోయారు. ఇదంతా బావగారు నోరువెళ్ళబెట్టి చూచాడు.

వెయ్యీ! చేబదులే. ప్రామిసరినోటు వ్రాయించుకోకండానే చాలాడబ్బునీ అధీనంలో వుంచాడె నాతమ్ముడు. మీరు సరిగా అర్థం చేసుకోవాలి. ఇవ్వలేదనుకోండి వదలదు, మీతమ్ముడి యెదుట లబలబలాడుతుంది. ఆయనేమో ఆమెయెదుటే నన్ను కూకలేస్తారు.

బీరువాలో డబ్బుంచుకుని యివ్వకపోవటమేమిటీ లోభి అనుకోరూ. అని యీసడిస్తారు సమయానికి నిజంగానే లేదను కోండి తానే పక్కింటికెళ్లి తెచ్చిస్తారు. అలారెండుసార్లు జరిగింది పదిహేనొందలూ, రెండువేలూ తెచ్చి దానిచేతిలో వుంచారు నేనింకా తక్కువిచినట్టేగదా మీరుండి చూడండి. మీ కళ్లతో చూచి మీరే నమ్మాల్సివస్తుంది. అటు తిరిగిపడుకున్నాది. కాంతా ఇక్కడేవుండి యివన్నీ చూడటానికి నాకెక్కడ తీరుతుందమ్మాయ్, మనమరాలు పెళ్లి నిశ్చయిం

చాము అన్నిటికీ బయానా యిచ్చాము విడిదికీ మేళగాళ్లకూ వంటవాళ్ళకూ, ఫొటోగ్రాఫర్లకీ, ఇంకనగలుతీయాలి సరిగ్గా కట్నానికి సరిపోయింది వాళ్లనాన్న దాచినడబ్బు తమ్ముడిని సంపాదిస్తే డ్రాఫ్ట్‌రాసిస్తానన్నాడు వచ్చాను నీకిచ్చివెళ్తాను క్యాంప్‌వెళ్లాలని ఫోన్ చేశాడు. నీకిచ్చి వెళ్తే ఆ డ్రాఫ్ట్ యిస్తేనే పోతాను మీరిద్దరూ తప్పక వచ్చి చిరంజీవుల్ని ఆశీర్వదించాలి అని లేచాడు. కాంతాయిటు తిరిగి బీరువాతాళం అందిస్తూ అన్నాది. నాకేమీ చెప్పలేదు, నాచేతికేమీ యివ్వలేదు. బీరువా తీసిచూసుకోండి.

మరిచాడేమోనమ్మా నువ్వు గుర్తుచేయి, అని బీరవా తాళంచెవి కిందబడేసి వెళ్లిపోయాడు,

3

వాననలేకపోయినా దగ్గరగా పెరిగి. ఫెన్సులాగానూ, పొదలాగానూ కనబడుతూ బాగున్నాయి, కాంతా! బిళ్లపూలు నువ్వు వాటిని చక్కగా గుత్తగాపుండేట్టు నాటిమరింత అందంగా చేశావు మూలగాపెరిగిన యీపొద మరీబావున్నది. మధ్య తెల్లనిపూలూ చుట్టూ వైలెట్ పూలూ గుబురుగా విచ్చాయి. అన్నది విజయలక్ష్మి లాయరు.

చూశావుగా విజయా! అన్నిపూలూ ఆనందమిస్తాయన్నానా. అంతామనలోవున్నది. రకరకాల మనుషులూ వినోదమిస్తారు. వారిని యెంజాయ్ చేయగలగాలి, అదీకష్టం స్వేచ్ఛగా పెరిగిన అడవీ దానిలోని పూలూ, తీగలూ దూరానికి చాలా బావుంటాయి. అన్నాది కాంతా.

నేనలా చూడలేమ కాంతా నాకువేత కాదు. మైడియర్ కాంతా నీకు చేతైంది, అందుకే నీమొహం నిర్మలంగావుండి, చిన్న అమ్మయిలాగా కనబడతావు. మాట్లాడుతుంటే వృద్ధులాగా కనబడతావు నాపాడుకళ్ళకెందుకనో చాలామంది నక్కల లాగా కనబడతారు, దృష్టిదోషమేమో అనినవ్వింది విజయలక్ష్మి

అందుకే విజయా! రాకరాకవచ్చావు, కోర్టుమూశారుగా కొన్నాళ్లుండు. దృష్టిదోషం తగ్గుతుందు ఇంకావస్తారు, నా బీరువాలో మంచి చీరచూడగానే, నేను పెళ్లికెళ్లాలత్తయ్యా! మాఅక్కాయికీ మంచివున్నాయి. దాన్ని అడిగేదాన్నే గాని అదివ్వదు యింకా గడివివ్వలేదు. నేను కట్టుకున్నాకయిస్తాలే అంటుంది పెళ్లికాగానే నీచీరతెచ్చినీకిస్తాలే అంటుంది మొగుడి మేనగోడలు.

స్కూల్ యానివర్సరీ వస్తున్నది నాటకంలేస్తున్నాము. నాకు పాత్రివున్నది పిన్నీ! నేనేహీరోయిన్ కొత్తగా కొన్నట్లున్నావు. ఈనెక్లెసూ, గాజులు బావున్నాయి. పెట్టుకుని వేషం వేసి, నాటకంకాగానే తెచ్చిస్తా అని నగలు తీసికెళ్లేదాటరూ వస్తారు. అవి నకిలీ కైనాసరే తీసికెళ్తారు. పిల్లల ఆటవస్తావులైనా అంతే ఒక్కోసారి అడిగే అవసరం గూడా కనబడదు. ఇంక వచ్చినవ్వుడల్లాటియె గుంజే కన్నతల్లీ అమూల్యమైన సలహాలుచితంగా యిచ్చేవారూ. మొగుణ్ణీ బ్లాక్‌మెయిల్‌చేసి డబ్బు గుంజి, దాంతో రహస్యంగా వడ్డీవ్యాపారం చేయచ్చని చెప్పేకజిన్సూ అంతాపూలలాగేకనబడతారు. అన్నది యింటి చుట్టూ తిప్పిచూపుతూ.

భలేబావున్నాయి వాసనలేని పూలు. వీటి పేరుకాగితపు పూలని విన్నా అంతేనా అన్నాది విజయలక్ష్మి అదే పేరు. గోడవారగా వేస్తే, ప్రహరీమీదకి పెరిగి, ఒకే చెట్టు తెలుపూ వైలెట్ గుత్తులుగా పూస్తుంది మరోటి కనకాంబరం. దారినపోయే వారు ఆకులు కనపడకపూలనే చూస్తూపోతారు. అలా ఆకర్షిస్తాయి వాసనలేకపోతేనేం మావదిన చెల్లెలు యెమ్మెస్సీ అయి రిసెర్చి చేయాలని వచ్చింది అంతో్రపాంజీ. హాస్టల్లో సీటు రాలేదు మాయింట్లోనేవుండమన్నాము హాస్టల్లో సీటొచ్చే దాకా. మీపిల్లలంతా నల్లగా వున్నారేం? అన్నది నారంగే రమావాణీ, నాకళ్ళజోడు పెట్టుకుచూడు నల్లగాపొట్టిగా గోరిల్లాలాగా కన్పడతాను అన్నా ఆపూలలాగే నవ్వింది. మాపై ఆఫీసరుభార్య గుడినించి వస్తూ లోపలికొచ్చి కుర్చీనిండా కూచున్నది. తలకురంగూ. వంటి మీనగలూ, రిస్టువాచీ, వెలగలచెప్పులు.

"మీకు సంగీతమొచ్చుట. యేదీ కొంచెం వినిపించండి." అన్నది. నేలమీద కూచుని వినిపించా

"అదేటి?"

"అధ్యాత్మరామాయణ కీర్తన"

"ఇందాక పాడేవే, అది'?

"అది గీతగోవిందం"

"మరోటి కానీండి, గొంతుబాగానే వున్నాది," మళ్లా పాడాను.

"దీని పేరేటి.

'తరంగం, కృష్ణాలీలా తరంగిణీ లోనిది."

పెద్దగానవ్వి అన్నది. యియన్నీ మానా కునమ్మకొచ్చు నాకు నేర్పాలని చూసిందిగానీ నాకుట్రైమ్‌ లేదు, జీతమిచ్చి ఒకబావసోడిదగ్గర నేర్పించిందిట. జీతమిచ్చిన దినాన దణ్ణం పెట్టేవాడట, మళ్లానవ్వింది. అది సరేగాని కాంతమ్మ నిన్న నోచీరకట్టి ఫంక్షన్‌కి వచ్చావు ఆకోకవెలయెంత?

నేను లేచి కుర్చీలో కూచున్నా నామెకెదురుగా.

అది మీకెందుకూ అదిచౌకబారు కోక ఆర్ట్‌సిల్క్ బంగారు నగలను పోలిన నకిలీనగలలాగా నకిలీ సిల్క్ ఆకోకముప్పై.

అది ముప్పైవరాదే, అబద్ధమాడుతున్నావు అంటున్నాది. ఆమె చివరి కూతురు పన్నెండేళ్ల అమ్మాయి వచ్చింది.

యేదోకావాలంటుంది కళ్లుతుడుచుకుంటున్నాది,

యేమికావాలి కుసుమా? అన్నా

తక్కెడకావాలిట వున్నదా, వుంటేయియ్యి. ఆయెదుపు కట్టుబడుతుంది. కొంటే చాలా అవుతుంది. అన్నాది.

అల్మైరతీపి బొమ్మసామాను వెతికి చిన్నత్రాసు తీసి తుడిచి యిచ్చా కుసుమ నవ్వింది.

అది తీసుకుని యిద్దరూ వెళ్లిపోయారు.

అలాటి వారిని యెంజాయ్‌చేయగలిగితే దృష్టిదోషం పోతుంది విజయా అన్నది కాంతామణి.

భలేబావున్నది మందు ట్రైచేస్తా దొడ్డివేపు అంతాచూసి యింట్లో కొచ్చారిద్దరూ.

—೦—